https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 12 | బుధవారం అక్టోబర్ 18-2023 | https://vijayamdaily.com



# కాంగ్రెస్ దూకుడు



- పెద్దలపై ఇద్దరు నేతల గురి
- కీలక నేతల ఇండ్లకు తుమ్మల, పొంగులేటి
- పార్టీలో చేరికలపై కసరత్తు..దూసుకుపోతున్న ఆ ఇద్దరు నేతలు
- అసంతృప్తులతో భేటి.. బుజ్జగింపులు.. అత్యవసర సమావేశాలు..
- జోష్‌లో కాంగ్రెస్ శ్రేణులు

(ఖమ్మ ప్రతినిధి-విజయం న్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయ రసవత్తరంగా మారుతోంది.. రోజురోజుకు రాజకీయ మలుపులు విశ్లేషకులను సైతం ముప్పుతిప్పలు పెడుతున్నట్లే కనిపిస్తోంది.. ఎవరు ఊహించని విధంగా రాజకీయ వ్యూహానికి పదును పెట్టిన కాంగ్రెస్ పార్టీ, అదే స్థాయిలో దూకుడు పెంచింది. ఇష్టమైన నియోజకవర్గాలను కాకుండా గెలిచే నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించే విషయంలో అద్భుత నిర్ణయం తీసుకున్న అదిష్టాన నిర్ణయాన్ని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. అంతేకాకుండా అభ్యర్థుల ప్రకటనతో కొత్త జోష్ లోకి వెల్లిన కాంగ్రెస్ పార్టీ అదే వేగంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దూకుడును పెంచింది.. ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన అగ్రనేతలు, జనబలం కల్గిన రాజకీయ వ్యూహకర్తలైన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ, ఎన్నికల ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల వ్యూహానికి పదును పెట్టారు. ఎవరు ఊహించని విధంగా ఖమ్మం నగర నడిబొడ్డున హోల్ చల్ సృష్టించారు. రాజకీయ మార్పులకు తెరలేపడంతో ఒక్కసారిగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బీఆర్ఎస్ పార్టీ ఉలిక్కిపడింది.





## తెలంగాణలో
# హ్యాట్రిక్ విజయం తథ్యం

- అందరికి బీఫామ్ లు ఇచ్చినందుకు సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు
- ఖమ్మంలో అందరం గెలుస్తాం.. పదికి పది సాధిస్తాం.
- బీఆర్ఎస్ మేనిఫెస్టో పై రేవంత్ రెడ్డి పిచ్చి కూతలు మానాలి
- విలేకర్ల సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

## రాయలతో
# పొంగులేటి భేటి..

- కలిసి పనిచేద్దామని ఆహ్వానించిన మాజీ ఎంపీ
- పదేళ్ళ పాటు పార్టీని కాపాడింది రాయల
- ఆయన సేవలను మరవలేము.. ఆయనకు తగిన గుర్తింపు ఉంటుంది
- పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు లభిస్తుందని హామి
- కురుక్షేత్ర యుద్ధంలో మనమే హీరోలమన్న పొంగులేటి



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పీసీసీ సభ్యులు, పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వ ఆశావాహి రాయల నాగేశ్వరరావును మాజీ ఎంపీ, ఎన్నికల ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం భేటి అయ్యారు.

# దూకుడు పెంచిన కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి..)

కాంగ్రెస్ పార్టీలో జోష్ నింపిన ఆ ఇద్దరు నేతలు అదే వేగంతో ముందుకు కదిలారు.. చాలా వ్యూహాలకు పదును పెడుతూ ఎవరు ఊహించని విధమైన అడుగులేస్తూ ముందుకు సాగుతున్నారు..

## చేరికలపై దృష్టి

ఉమ్మడి ఖమ్మం జిల్లానే టార్గెట్‌గా చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అందుకు కీలక నియోజకవర్గంపై గురిపెట్టారు.. కుంబాన్ని కొడితే.. కొమ్మలు అవే రాలిపోతాయనే పెద్దల సామెతను ఫాలో అవుతున్నఆ ఇద్దరు నేతలు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందుగా ఖమ్మం నగరంపై గురిపెట్టారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం నియోజకవర్గంలో కీలక నాయకులకు టచ్ లోకి వెళ్తూ అసంతృప్తిగా ఉన్న నేతలపై గురి పెట్టారు. అందులో భాగంగానే మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ తో పాటు ముగ్గురు బీఆర్ఎస్ పార్టీ కార్పోరేటర్లు కమర్తపు మురళీ, చావా నారాయణరావు, సైదారావులను ఉన్నఫలంగా పార్టీ మార్పించి కాంగ్రెస్ పార్టీలో చేర్పించారు. దీంతో ఒక్కసారిగా ఖమ్మం జిల్లా ఉలిక్కిపడింది. బీఆర్ఎస్ నేతలు బెంబెలేత్తారు.. ఏం జరుగుతుందో అర్థం చేసుకునే లోపే పొంగులేటి, తుమ్మల ఇద్దరు కలిసి కీలక నేతలను మూసేశారు. దీంతో పువ్వాడ అజయ్ హుటాహుటిన హైదరాబాద్ నుంచి తిరిగి వచ్చి వారి కార్పోరేటర్లతో అత్యవసర సమావేశం నిర్వహించి కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## పెద్దల ఇండ్లకు తుమ్మల, పొంగులేటి

ఖమ్మం నియోజకవర్గంలో వివిధ పార్టీలకు చెందిన కీలక నాయకులుగా ఉన్న వారి ఇండ్లకు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిసి తిరుగుతున్నారు. వారి ఇండ్లకు వెళ్లి కలిసి మాట్లాడుతున్నారు. సహాకరించాలని కోరుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ, తెలుగుదేశం పార్టీ, ప్రముఖ వైద్యులను కూడా మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడుతున్నారు. కులసంఘాలకు చెందిన కీలక నాయకులను సైతం కలుస్తున్నారు. ఖమ్మంలో అలజడి సృష్టిస్తున్నారనే చెప్పాలి.

## జావిద్ తో తుమ్మల.. రాయలతో పొంగులేటి భేటి

ఖమ్మం నియోజకవర్గంలో టిక్కెట్ ఆశించి పదేళ్ల పాటు పార్టీ కోసం పని చేసిన ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు మహ్మద్ జావిద్ ను మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గంలో పదేళ్ల పాటు పార్టీని నమ్ముకుని కోట్లలో ఖర్చు చేసి క్యాడర్ ను కాపాడుకుని సీటు కోసం ప్రయత్నం చేసిన రాయల నాగేశ్వరరావును పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా తమ ఇంటికి వెళ్లి కలిశారు. పార్టీ కోసం క ష్టపడి పనిచేశారని,అనుకొని పరిస్థితుల్లో పార్టీలో చేరడం, కచ్చితంగా పోటీ చేయాల్సిన పరిస్థితి రావడం జరిగిందని, అందుకే మీకు సీటు విషయంలో నష్టం జరిగిందని మేము భావిస్తున్నామని తెలిపారు. కచ్చితంగా రాబోయే కాలంలో మీ కష్టానికి ఫలితంగా మీ పనికి తగిన గుర్తింపును ఇచ్చేందుకు మేము సిద్ధంగా ఉన్నామని, కలిసి పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేద్దామని కోరారు. దీంతో ఆ ఇద్దరు నేతలు మాట్లాడుతూ మాతో పాటు మమ్మల్ని నమ్మి మా కోసం, పార్టీ కోసం పక్కవారితో పోట్లాడి కొట్లాడి నిలబడిన కార్యకర్తలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందరు కలిసి పోయే విధంగా పనిచేస్తే పార్టీ కోసం పనిచేయడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. అవమానించే విధంగా ప్రదర్శిస్తే కనీసం ఇంట్లోనైనా కుర్చుంటామని, పిలిచి అవమానించోద్దని కోరారు. దీంతో స్పందించిన తుమ్మల, పొంగులేటి మీకు, కాంగ్రెస్ ను నమ్ముకుని పనిచేసిన కార్యకర్తలందరికి తగిన గుర్తింపును కచ్చితంగా ఇస్తామని హామినిచ్చారు. అలాగే పార్టీలో అసంతప్తులను కలిసి బుజ్జగిస్తున్నారు. వారి నివాసాలకు వెళ్లి కలిసి మాట్లాడి ఎన్నికల ప్రచారానికి తీసుకోస్తున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సహం కనిపిస్తోంది.. ఒక వైపు తుమ్మల, మరో వైపు పొంగులేటి, ఇంకో వైపు భట్టి విక్రమార్క వర్గీయులు, రేణుక చౌదరి వర్గీయులను కలుపుకుని వెళ్లే ప్రయత్నం జరుగుతుండటంతో కార్యకర్తల్లో ఎనలేని ఉత్సహం వస్తుందనే చెప్పాలి. ఇలాగే ఎన్నికల మొత్తం కొనసాగితే కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని విజయం తథ్యమని అందరు భావిస్తున్నారు. చూద్దాం వర్గపోరుకు నిలయమైన కాంగ్రెస్ పార్టీలో అందరు కలిసి పనిచేస్తారో..? మళ్లీ కుక్క తోక వంకరే అన్నట్లుగా ప్రవర్తిస్తారో వేచి చూడాల్సిందే..?

# రాయలతో పొంగులేటి భేటి..

(మొదటిపేజీ తరువాయి..)

పొంగులేటి తన నివాసానికి స్వయంగా వెళ్లి రాయలతో భేటి అయ్యారు. ఇంటికి వచ్చిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రాయల నాగేశ్వరరావు ఆత్మీయంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఇద్దరు కొద్ది సేపు రాజకీయ పరిస్థితులపై చర్చించారు. రాయల నాగేశ్వరరావు తను పార్టీ కోసం కష్టపడిన విధానాన్ని పొంగులేటికి వివరించారు. ఆయన కోసం నియోజకవర్గ వ్యాప్తంగా అందరు ఎలా కష్టపడి పనిచేశారో, ఎన్ని ఇబ్బందులు పడ్డారో వివరించారు. 2012 నుంచి పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం చాలా కష్టపడ్డానని, పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని భావించానని, అందుకు గాను చాలా ఖర్చు చేశానని అన్నారు. అయినప్పటికి పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్నామని, అధిష్టాన నిర్ణయమే మా అందరి నిర్ణయమన్నారు. అందరం కలిసి పనిచేస్తేనే కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని రాయల నాగేశ్వరరావు, పొంగులేటి ద్రుష్టికి తీసుకెళ్లారు. గత మూడు నెలలుగా పార్టీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై పొంగులేటి తో చర్చించారు. వన్ సైడ్ కార్యక్రమాలను వివరించారు. పార్టీ కోసం కష్టపడిన వారిని కాదని అవమానిస్తే ఎలా అని అడిగారు. అయితే దీనికి స్పందించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో పదేళ్ల పాటు పార్టీ కోసం కష్టపడి పనిచేసింది, పార్టీని నిలబెట్టింది రాయల నాగేశ్వరరావు మాత్రమేనని అన్నారు. ఆ విషయం మాకు తెలుసని, కచ్చితంగా మీకు తగిన గుర్తింపు పార్టీలో ఉంటుందన్నారు. మీకు న్యాయం చేసే విధంగా పార్టీని ఒప్పిస్తామని, అందరం కలిసి పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేద్దామని అన్నారు. మీతో పాటు మీతో కలిసి పనిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరిని హక్కున చేర్చుకుంటామని, కచ్చితంగా న్యాయం చేస్తామని హామినిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కురుక్షేత్రం రాబోతుంది అనుకుంటూనే అతి కొద్ది రోజుల్లో కురుక్షేత్రం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందన్నారు. ఈనెల 18 వ తేదీ నుండి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ములుగు జిల్లా నుండి బస్ యాత్ర నిర్వహిస్తున్నారని, బస్ యాత్ర ద్వారా ఎన్నికల శంఖారావాన్ని పూర్తిస్తున్నారని అన్నారు. ఆ బస్ యాత్రలో తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ శ్రేణులంతా పాల్గొంటారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, తిని తిని తల్లి తండ్రులు కోచింగ్ సెంటర్ లకు కట్టిన డబ్బంతా బురదలో పోసిన పన్నీరు అయ్యిందన్నారు. యువత అంతా కూడా ఇందిరమ్మ రాజ్యం రావాలని కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 55 సీట్లు విడుదల చేశారని, కాంగ్రెస్ పార్టీ నీతి నిజాయితీతో యుద్ధం లోకి దిగుతుందన్నారు. గిరిజన, బడుగు బలహీన వర్గాల ప్రజలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ బస్ యాత్ర విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో అంతా కాంగ్రెస్ పార్టీని చూసి కాపీ కొట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గారెంటీ కార్డ్ లు ప్రవేశ పెడితే అవి ఇవ్వడం ఎలా సాధ్యం అన్న బీఆర్ఎస్ పార్టీ ఎలా చేయగలుగుతుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు అంతా మాటలకే పరిమితమైన నాయకులన్నారు. రాయల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీకి పాలేరులో కష్ట సమయంలో కూడా పార్టీని వీడకుండా అంటిపెట్టుకుని ఉన్నారరని అన్నారు. ఆయన ఒడిపోతానని తెలిసి కూడా ఎమ్మెల్సీగా కూడా పోటీ చేశారని, కష్టాల్లో ఆయన ఎలా పాలు పంచుకున్నారో సుఖాల్లో కూడా పాలు పంచుకునేలా చేస్తామని హామినిచ్చారు. వందలాది మంది బీఆర్ఎస్ సర్పంచ్ లు, కార్పొరేటర్లు, నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారని అన్నారు. పచ్చ కామెర్లు వచ్చిన వాడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు బంధి పోటు అనే పదం వాడే హక్కు ఆయనకు లేదన్నారు. మిమ్మల్ని చూసి మేము భయపడటం కాదు, మీ నాయన, తాతా ఉన్నా బీఆర్ఎస్ నాయకులను మా పార్టీలో చేర్చుకుంటామని స్పష్టం చేశారు. రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కూర్చొని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చేలా చర్చలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి కట్టుబడి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని హామినిచ్చారు.

# తెలంగాణలో హ్యాట్రిక్ విజయం తథ్యం

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)



తెలంగాణ రాష్ట్రంలోని అతి త్వరలో జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అద్భుత విజయం సాధిస్తుందని, 100 స్థానాలను గెలిచి బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగబోతుందని, హ్యాట్రిక్ విజయంతో సీఎం కేసీఆర్ మూడవ సారి ముఖ్యమంత్రి కాబోతున్నారని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జోస్యం చెప్పారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ 15 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 51 మందికి బీఫామ్ లు ఇస్తే అందులో ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల అభ్యర్థులందరికి బీ ఫాంలు ఇవ్వడం జరిగిందని, మాపై నమ్మకం ఉంచి బీఫామ్ లను అందజేసిన సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. గడచిన 5ఏళ్లు ప్రజలు మమ్మల్ని బీఆర్ఎస్ పార్టీలో చూశారని అన్నారు. 2014, 18 ఎన్నికల లాగా కాకుండా ఇప్పుడు అందుకు భిన్నంగా బీఆర్ఎస్ పార్టీ రానున్న ఎన్నికల్లో విజయం కొనసాగిస్తుందన్నారు. రాష్ట్రంలో అన్ని సర్వేలు, మేధావులు అంతా సీఎంగా కేసిఆర్ మూడవసారి విజయం సాధిస్తారు అని ఇప్పటికే వెల్లడించారని అన్నారు. సీఎం కెసిఆర్ ఖమ్మం జిల్లా నుండి అత్యధిక సీట్లు గెలిచి బహుమతిగా ఇస్తామని, పదికి పది స్థానాలను కచ్చితంగా గెలుస్తామనిధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎవరో ప్రజలకు తెలుసు, ప్రత్యర్థి పార్టీలు వారికి అభ్యర్థి ఎవరో తెలుసుకోవడానికి తర్జన భర్జన అవుతున్నారని విమ్మర్శించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు విభిన్నంగా ఆలోచించాలని, అభివృద్ధి వైపే నిలవాలని కోరారు. ఇతర జిల్లాలతో పాటు ఇతర జిల్లాల కంటే ఎక్కువగా సీఎం కెసిఆర్ ఖమ్మం జిల్లాకు పెద్ద పీట వేశారని గుర్తు చేశారు. ఖమ్మం జిల్లా ప్రజలంతా ఆలోచన చేయాలని, మా ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మొదటి సారి 63, రెండవసారి 84 సీట్లు సీఎం కెసిఆర్ అందించారని, మూడవ సారి 100 సీట్లను అందిస్తారనే నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ మా కార్యక్రమాలను, హామీలను కాపీ కొట్టింది. మేము కాపీ కొట్టలేదని స్పష్టం చేశారు. పీసీసీ అధ్యక్షుడికి బీఆర్ఎస్ మేనిఫెస్టో పై మాట్లాడే హక్కు లేదని, కాపీ కొట్టేవాళ్లకు మాట్లాడే అక్కు ఉంటుందా..? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి నోరు జాగ్రత్త..అదుపులో ఉండి మాట్లాడితే మంచిదన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళ హయాంలో ఇచ్చిన పించన్ వందల్లోనే ఇచ్చిందని, దాన్ని వేలల్లో చేసింది సీఎం కేసిఆర్ ప్రభుత్వమని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం మా పథకాలను కాపీ కొట్టింది. కేసిఆర్ కు చిత్తశుద్ధి ఉంది కాబట్టి ఆయన చెప్పిందే చేస్తారన్నారు. మనం కూడా మన కుటుంబ సభ్యులకు భీమా చేపించం కానీ కేసిఆర్ భీమా అని పెట్టిన సీఎం కెసిఆర్ కు రాష్ట్ర ప్రజల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని కొనియాడారు. మంచి ఉంది అంటే దేశంలో, ప్రపంచంలో ఎక్కడ ఉన్నా మేము తీసుకుంటాం మంచిని మేము విమర్శించమని అన్నారు. మీరు మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన వాటిని మీరు నెరవేర్చలేదని, మేము వాటిని నెరవేర్చామని స్పష్టం చేశారు. చిన్న రాష్ట్రాన్ని నంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టిన సీఎం కెసిఆర్ మూడవసారి విజయం అందించే బాధ్యత ఖమ్మం జిల్లా ప్రజలపైనా ఉందన్నారు. మా అభ్యర్థులు అందరినీ కారు గుర్తుపై ఓట్ వేసి గెలిపించాలని కోరారు.

# ఇల్లందు కాంగ్రెస్‌లో వలసల పరంపర

- న్యూ డెమోక్రసీ నుండి కాంగ్రెస్‌లో భారీ చేరికలు
- పార్టీ కండువ కప్పి స్వాగతం పలికిన జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య

**(ఇల్లందు-విజయం న్యూస్):**

ఇల్లందు నియోజకవర్గంలోని కాంగ్రెస్ లోకి భారీగా వలసలు పెరుగుతున్నాయి. ఇటీవలే బీఆర్ఎస్ పార్టీ నుంచి భారీగా వలసలు కొనసాగిన అనంతరం మంగళవారం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నుంచి భారీగా కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇల్లందు మండలం మామిడి గూడానికి చెందిన న్యూడెమోక్రసీ కీలక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా



కాంగ్రెస్లోకి వలసల పరంపర కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్ట పథకాలు తెలంగాణ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్న అన్నారు. కాంగ్రెస్ పథకాలను కాపీ కొట్టి కెసిఆర్ మరో నాటకం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. నిజానికి కెసిఆర్ అమలు చేసింది ఇప్పటివరకు ఏముందని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేని సీఎం మహిళలకు రూ.3000 ఇస్తానన్నడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అందుకే ప్రజలంతా కాంగ్రెస్కు జై కొడుతూ బీఆర్ఎస్కు మూకుమ్మడిగా చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాము, పులి సైదులు, బోలో సూర్యం, సతీష్, ధనుంజయ్, మడుగు సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## గడపగడపకు కోరం విస్తృత ప్రచారం

ఇల్లందు నియోజకర్గంలోని ఇల్లందు మండలంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. గత రెండు నెలలుగా ప్రతి గ్రామాన్ని చుట్టేసి కాంగ్రెస్ పథకాల గురించి వివరిస్తున్నారు. మంగళవారం మండల పరిధిలోని తిలక్ నగర్, విజయలక్ష్మి నగర్ లలో విస్తృతంగా పర్యటించారు. స్వచ్ఛందంగా ఈ రెండు గ్రామాల ప్రజలు కాంగ్రెస్ జెండాలు పట్టుకొని చీమలదండులో కదిలారు. కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తామని తీర్మానించారు. ఎక్కడికి వెళ్ళినా పూలజ స్వాగతించి మూకుముడిగా కుటుంబళ కుటుంబాలు ఓటేస్తామని కోరన్ కనకైక హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పూర్ణ సురేందర్, మండల పట్టణ అధ్యక్షులు పులి సైదులు దొడ్డ డేనియల్, ఎంపీటీసీ మండల్ రాము తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక లారీల అధిక లోడుతో ధ్వంసం అవుతున్న రోడ్డు



**ఇబ్బందులు పడుతున్న జనం**
**పట్టించుకుని ఆర్అండ్‌బీ అధికారులు**

**(పినపాక-విజయం న్యూస్):**

అధిక లోడుతో వాహనాలు రాకపోకలు చేయడం వల్ల పినపాక నుండి ఏటూర్ నాగారం వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా ధ్వంసం అవుతుంది. రోజు నిత్యం మణుగూరు నుండి వందల సంఖ్యలో ఇసుక లారీలు అధిక లోడుతో ఎటునాగారం మీదుగా హైదరాబాద్ వెళ్తున్నాయి. హైదరాబాదులో ఇసుకకు మంచి డిమాండ్ ఉండటంతో లారీ ఓనర్లు గవర్నమెంట్ నిర్దేశించిన బరువు కంటే ఎక్కువ మొత్తాన్ని ర్యాంపు నిర్వహించే వ్యక్తుల నుండి బకెట్ల రూపంలో కొనుగోలు చేసి రవాణా చేస్తున్నారు. దీనివల్ల ఇసుక తరలించే లారీల బరువు పెరగడం వల్ల రోడ్లు ఎక్కడబడితే అక్కడ కుంగిపోతున్నాయి. దీనివల్ల రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక రీచ్ లలో అవకతవకలు జరగకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ఎన్ని చర్యలు తీసుకున్న టీఎస్ఎండీసీ లోని కొందరు అవినీతి అధికారుల వల్ల ఇసుక రీచ్‌లలో అవకతవకలు జరుగుతూనే ఉన్నాయి. ఇకనైనా ఆర్టీవో అధికారులు మేల్కొని రోడ్డు ధ్వంసం కాకముందే అధిక లోడ్ తో వెళ్తున్నా వాహనాలను నియంత్రించి రోడ్లు ధ్వంసం కాకుండా చూడాలని పినపాక ప్రజలు కోరుకుంటున్నారు

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం, అక్టోబర్ 17(విజయంన్యూస్):**




మంగళవారం నూతన కలెక్టరేట్‌లో బతుకమ్మ వేడుకలు వినూత్నంగా జరుపుకున్నారు. రాబోయే శాసనసభ సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బతుకమ్మ సంబరాల్లో స్వీప్ కార్యక్రమం ప్రతిబింబించేలా వేడుకలు నిర్వహించారు. ఓటు హక్కు ప్రాముఖ్యత, ఓటు హక్కు వినియోగం పై నినాదాలు, ప్లే కార్డులు బతుకమ్మల వద్ద ప్రదర్శిస్తూ, ఓటు కు సంబంధించి పాటలు పాడుతూ కలెక్టరేట్ మహిళా అధికారులు, సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు, సీడీపీవోలు బతుకమ్మ ఆడారు. వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశమంతా పండుగలా వస్తున్న ఎన్నికల్లో ప్రతిఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. డబ్బు, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నైతికతతో ఓటు వేయాలన్నారు. సి విజిల్ యాప్ పై పెద్దఎత్తున ప్రచారం చేపట్టి, యువత, విద్యావంతుల్లో అవగాహన కల్పించాలని, సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకునేలా చైతన్యం కల్గించాలని కలెక్టర్ తెలిపారు. డబ్బు ప్రభావం లేకుండా ఎన్నికల నిర్వహణ చేపట్టే సామాజిక బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి రాజేశ్వరి, డిడబ్ల్యూఓ సుమ, డిఆర్డీఓ విద్యాచందన, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో పెద్దలను కలిసిన తుమ్మల

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో పూజలు

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

మాజీ మంత్రి, ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఖమ్మం నగరంలో పర్యటించి పలువురు ప్రముఖులను కలిసి మాట్లాడారు. ప్రముఖ విద్యా సంస్థల (నిర్మల్ హృదయ్ స్కూల్) అధిపతి వంగా సాంబశివ రెడ్డిని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద్భంగా



సాంబశివరెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో నా సంపూర్ణ సహాయ సహకారాలు వుంటాయని చెప్పారు ఆ తరువాత తుమ్మల నాగేశ్వరరావుకి సంబందించిన నామినేషన్ ఫీజు 10,116



రూపాయలు సాంబశివరెడ్డి సతీమణి చేతులు మీదుగా అందించి ఆశీర్వదించారు. అలాగే ఖమ్మం నగరంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న దేవిశరన్నవరాత్రులు ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించీన మాజీ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు హాజరైయ్యారు. రాబోయే ఎన్నికల్లో విజయం సాధించాలని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ప్రముఖ వైద్యులు, సామాజిక సేవకులు డాక్టర్ కూరపాటిని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసి మాట్లాడారు. వారి వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తుమ్మలను ఘనంగా సన్మానించారు.

# బిఆర్ఎస్ నేతలంతా బంధి పోట్లే

**-పార్టీ మార్పులపై పువ్వాడ కు మాట్లాడే అర్హత లేదు**

**-మీ పరిపాలన నచ్చకే ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు**

**-జిల్లాలో నీ ఓటమి ఖాయం**

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ ఫైర్**

**-ఆరు గ్యారెంటీ లతో కకాలవికలం**

**-బిఆర్ఎస్ ఓటు అడగటానికి భయపడుతోంది**

**-నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్**




**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

బందీ పోటు దొంగలు కాంగ్రెస్ లో లేరని అసలైన బంధి పోటు దొంగలు బిఆర్ఎస్ పార్టీ నాయకులే అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత రెండు మూడు రోజుల నుండి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బంది పోటు దొంగల్లా వచ్చి పార్టీ మార్పులు చేపిస్తున్నారని ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. పార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడే నైతిక అర్హత బిఆర్ఎస్ పార్టీకి పువ్వాడ అజయ్ కుమార్ కు లేదని హితవు పలికారు. అధికార పార్టీలో ఉండి కూడా ప్రతిపక్ష పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారంటే రాష్ట్రంలో ఉన్న రాచరిక పాలన కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుందని తెలిపారు. పార్టీ మార్పులపై మీరు చేస్తే సంసారం మేము చేస్తే వ్యభిచారమా అని ప్రశ్నించారు. పార్టీ మారేవాళ్ళకి కాంగ్రెస్ పార్టీ ఏ ఆశ చూపడం లేదని కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకుని పార్టీలోకి వస్తున్నారని అన్నారు. పువ్వాడ అజయ్ కుమార్ మమతా రోడ్డులో రెండు డివైడర్లు నాలుగు బల్బులు పెట్టి అభివృద్ధి చేశామని జబ్బలు చరుచుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. ఖమ్మం అభివృద్ధి వాన వస్తే వల వల గాలి వస్తే గలగల అన్నట్టు ఉందని హితవు పలికారు. పువ్వాడ అజయ్ కుమార్ ఇకనైనా కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు మాని జిల్లాకు నువ్వేం చేసావో చెప్పాలని హెచ్చరించారు.కాంగ్రెస్ ఆరుగారెంటీ లపై బీఆర్ఎస్ అధిష్టానం అవాకులు చవాకులు పేలుతుందని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీ కొట్టి ప్రచారం చేయడం బీఆర్ఎస్ కు ఆనవాయితీ అయింది అని అన్నారు. కాంగ్రెస్ ను విమర్శించే ముందు కేటీఆర్, కవిత, హరీష్ రావు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలిపారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ... టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు భారీగా పెరిగాయని రానున్న 20 రోజుల్లో ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలిపారు. కార్పొరేటర్లతో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రమాణాలు చేపిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని అయినా కూడా కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరుగారెంటీలతో టిఆర్ఎస్ కాకావికలం అవుతుందని తెలిపారు.రైతు భరోసా, మహాలక్ష్మి, 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు,ప్రతి పంటకు మద్దతు ధర, యువత కోసం విద్యా భరోసా, 2లక్షల ఉద్యోగాల భర్తీ, చేయూత పతకం, మహిళలకు ఉచిత ప్రయాణం హామీలతో కాంగ్రెస్ పై ప్రజలకు ఆదరణ పెరిగిందని ఖచ్చితంగా తెలంగాణలో ఎర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలో మంత్రి దీన్ని చూసి తట్టుకోలేక ఆగమాగం అవుతున్నాడని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ నాయకులు ప్రజల దగ్గరకు వెళ్లి ఓట్లు అడగటానికి భయపడుతున్నారని, కులానికి ఒక బంధు పేరుతో ప్రజలను మోసం చేశారని అన్నారు.జిల్లాలో ఎంతమంది బిసి జనాభా వుంది, ఎంతమందికి బిసి రుణాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.ఇక నైనా పిచ్చి ప్రేలాపనులు మాని తాను చేసింది ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. నగర కార్పొరేటర్ కామర్తపు మురళి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి ఎన్నో ఏళ్ల చరిత్ర ఉందని ఎంతోమంది ప్రజా నాయకులను తయారుచేసిన పార్టీ కాంగ్రెస్ దేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రాచరిక వ్యవస్థ కొనసాగుతుందని ఒక కుటుంబం చేతులో తెలంగాణ బందీగా ఉందని స్పష్టం చేశారు. ఈ రాచరిక వ్యవస్థను అంతమొందించాలంటే కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని తెలిపారు. పువ్వాడ అజయ్ పువ్వాడ బ్రాండ్ మీద గెలవలేదని చేతి గుర్తు బ్రాండ్ మీద గెలిచి విర్రవీగుతున్నాడని విమర్శించారు. కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల మాట్లాడుతూ... జిల్లాలో పువ్వాడ అజయ్ కు మించిన గజదొంగ ఇంక ఎవరూ లేరని, ప్రభుత్వ యంత్రాంగాన్ని చేతిలో పెట్టుకొని ఆయన చేయని అక్రమాలు లేవని ఆరోపించారు. జిల్లా నుండి పువ్వాడ అజయ్ ను, తెలంగాణ రాష్ట్రం నుండి బీఆర్ఎస్ ను తరిమికొడతామని ప్రతిజ్ఞ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా %ాజ% సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, దుద్ధుకూరి వెంకటేశ్వర్లు, రఫేదా బేగం తదితర నాయకులు పాల్గొన్నారు.

# పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరికలు



**(ఖమ్మం-విజయంన్యూస్):**

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో పలువురు బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఏన్కూరు మండలానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా సక్రు నాయక్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పూర్ణకంటి మైసారావు, చింతనబోయిన సీతారాములు, బిసి సెల్ మండల అధ్యక్షులు దేశిని గణేష్, ధరావత్ నరేష్, బూరుగడ్డ రామారావు, సాయికుమార్, కాకాటి యోహాన్, ఆడపా అవినాష్ తదితరులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి పొంగులేటి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి వారికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతగాని జైపాల్, వైరా నియోజకవర్గ నాయకురాలు బాణోత్ విజయబాయి, గిద్దగిరి సత్యనారాయణ, ముక్తి వెంకటేశ్వర్లు, నల్లమల శివకుమార్, కర్ణం ప్రసాద్, ఇండ్ల కృష్ణయ్య, శోభన్ నాయక్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా ఖమ్మం నగరంలోని టేకులపల్లి కేసీఆర్ టవర్స్ కు చెందిన పలువురు మహిళలు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

# ఏజెన్సీలో మాయమైపోతున్న గ్రావెల్

## గుట్టు చప్పుడు కాకుండా అర్ధరాత్రి తరలిస్తున్న దళారులు

**(పినపాక -విజయం న్యూస్):**



పినపాక మండలంలో గ్రావెల్ మట్టి దందా జోరుగా సాగుతోంది. మండలులోని జానంపేట పక్కనే గల ఎస్టీ కాలనీ (గట్టు మల్లారం) గుట్ట నుండి యదేచ్ఛగా భారీ యంత్రాలతో పదుల సంఖ్యలో టిప్పర్లతో అర్ధరాత్రి 12 గంటల తర్వాత యదేచ్ఛగా గ్రావెల్ ను తరలిస్తున్నారు. రాత్రిపూట 12 గంటలు దాటిన తరువాత వాహనాల్లోకి జేసీల సహాయంతో గ్రావెల్ లోడ్ చేస్తున్నారు. తీర ప్రాంతాలైన ఏడుల్లా బయ్యారం క్రాస్ రోడ్లో నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంకు కు వారం రోజులుగా యదేచ్ఛగా గ్రావెల్ తరలిస్తున్నారు.



గ్రావెల్ కు మంచి డిమాండ్ పలకడంతో దళారులు గుట్టు చప్పుడు కాకుండా రాత్రిపూట హద్దు అదుపు లేకుండా గ్రావెల్ ని యదేచ్ఛగా రవాణా చేస్తున్నారు. అదేవిధంగా ఏడుళ్ల బయ్యారంలో తెల్లవారేసరికి ఎక్కడపడితే అక్కడ గ్రావెల్ కుప్పలు కనిపిస్తున్నాయి. దీనిపై మండల రెవెన్యూ ఆఫీసర్(తహసీల్దార్) వీరభద్రప్రసాద్ ని వివరణ కోరగా తమ వద్ద నుండి ఎటువంటి పర్మిషన్లు లేవని, గ్రావెల్ అక్రమంగా తరలిస్తే మాకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఇకనైనా అధికారులు మేల్కొని అక్రమంగా గ్రావెల్ రవాణా చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# ప్రతి అభ్యర్థి ఎన్నికల వివరాలను మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలి

## ఎన్నికల్లో అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలి
## సమీక్ష సమావేశంలో అధికారులకు సూచించిన కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, అక్టోబర్ 17(విజయం న్యూస్):**



శాసనసభ సాధారణ ఎన్నికలలో ప్రతి అభ్యర్థి ఎన్నికల వివరాలను భారత ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం కట్టుదిట్టంగా నమోదు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో, శాసనసభ సాధారణ ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చుల నమోదుపై అకౌంటింగ్ బృందాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న శాసనసభ సాధారణ ఎన్నికల సమయంలో అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలను నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా నమోదు చేయాలని, పారదర్శకంగా ప్రతి అభ్యర్థికి సమాన హక్కులు కల్పిస్తూ ఎన్నికలను నిర్వహించాలని అన్నారు. భారత ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ నియోజకవర్గానికి అభ్యర్థి ఎన్నికల ఖర్చును గరిష్ట పరిమితి రూ. 40 లక్షలుగా నిర్ధారించిందని కలెక్టర్ తెలిపారు. రాబోయే రోజులలో జిల్లాలో జరిగే రాజకీయ పార్టీల సమావేశాలు సభలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరపత్రాలు పంపిణీ, ప్రచార ప్రకటనలు, వీఐపీలు పాల్గొనే బహిరంగ సభలు వాటికి అయ్యే వివరాలను నిశితంగా పరిశీలించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు అభ్యర్థి ఖాతాలో నమోదు చేయాలని అన్నారు. ప్రతి ఖర్చుకు ఆధారాలు నిర్వహించాలన్నారు. నామినేషన్ వేసినప్పటి నుంచి అభ్యర్థి ఎన్నికల కోసం చేసే ఖర్చులకు ప్రత్యేకమైన బ్యాంకు ఖాతా ప్రారంభించాల్సి ఉంటుందని, అందులో నుంచి మాత్రమే ఎన్నికల ఖర్చులు చేయాలని, వీటిని పరిశీలించేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, ఎన్నికల వ్యయ పరిశీలకులు, వీడియో సర్వేలెన్సు బృందాలు వీడియో వీవింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు, మానిటరింగ్ సెల్ కాల్ సెంటర్, స్టాటిటిక్ సర్వేలైన్స్ బృందాలు, వ్యయ మానిటరింగ్ సెల్ మొదలకు బృందాలు వారికి కేటాయించిన విధులను పకడ్బందీగా నిష్పక్షపాతంగా నిర్వహించాలని కాల్ సూచించారు. జిల్లాలో ఇక పై ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ఎన్నికల కరపత్రాలు ఫ్లెక్సీలు బ్యానర్లు ముద్రించే సమయంలో తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని, ఎన్నికల ఫ్లెక్సీల పై ఎవరు ముద్రిస్తున్నారో వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ప్రింట్ చేయాలని అన్నారు. ఎన్నికల సమయంలో డబ్బు మద్యం ప్రభావం ఉండకుండా నిరంతరం నిఘా ఉండాలని, అభ్యర్థులు ఎన్నికల ఖర్చుపై అధికారులు డేగ కన్నుతో పరిశీలించాలని అన్నారు. ప్రజా ప్రాతినిధ్య 1951 ప్రకారం ఎన్నికల ప్రవర్తన నియమాలను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వ్యయ పరిశీలన, స్వీప్ నోడల్ అధికారులు బృందాలకు తమ విధులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, ఏఇఓ లు, ఆడిట్ అధికారులు, అకౌంట్, విఎస్టి, వివిటి బృంద సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మదన్ లాల్ గెలుపును ఆపలేరు

- వైరాతో సహా అన్ని సీట్లు మావే
- సమిష్టిగా ముందుకు కదలాలి
- వైరా నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులు, సమన్వయ, బూత్ కమిటీల సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు స్పష్టీకరణ

**వైరా/ఖమ్మం, అక్టోబర్ 17(విజయంన్యూస్):**

ఎవరెన్ని మాయ, మోసపు మాటలు మాట్లాడినా వైరాతో సహా ఖమ్మం జిల్లాలోని అన్ని సీట్లను బీఆర్ఎస్ పార్టీ గెల్చుకోబోతుందని వైరా నియోజకవర్గ ఇంచార్జి , బీఆర్ఎస్లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో మంగళవారం జరిగిన వైరా నియోజకవర్గ ముఖ్య నాయకులు, ఎన్నికల సమన్వయ కమిటీల సమావేశంలో నామ మాట్లాడారు. అందరం సమిష్టిగా కదలి మదన్ లాల్ ను మంచి మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. చిన్న చిన్న విషయాలు పక్కకు పెట్టి, అంతా సమన్వయం, ఐకమైత్యంగా ముందుకు కదులుదామని అన్నారు. పటిష్టమైన నాయకత్వం, బలముందని, రాత్రీమ్భవళ్లు కష్టించి సీరియస్ గా పనిచేస్తే మదన్ లాల్ గెలుపును ఎవరూ ఆపలేరని అన్నారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో 10 ఏళ్ళు జరిగిన అభివృద్ధిని ఇంటింటికి తీసికెళ్లి విస్తృత ప్రచారం చేయాలని పేర్కొన్నారు. బ్రహ్మాండంగా తెచ్చి న మ్యానిఫెస్టో ను విశదీకరించాలన్నారు. వైరాలో మంచి మెజార్టీ తెచ్చుకుంటేనే మనందరి గౌరవం నిలబడుతుందన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం అయ్యేది కేసీఆరేనని అన్నారు. సమన్వయ , బూత్ కమిటీలు రూట్ మ్యాపు లు సిద్ధం చేసుకొని ఎన్నికల కురుక్షేత్రం లోకి దూసుకుపోవాలన్నారు.వైరా గెలిచి, సీఎం కేసీఆర్ కు కానుకగా ఇద్దామని ఎమ్మెల్యే రాములు నాయక్, అభ్యర్థి మదన్ లాల్ అన్నారు. ఇంకా ఈ సమావేశంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, వైరా, ఏన్కూరు, జూలూరుపాడు, కారేపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీ లు, పార్టీ ముఖ్య నాయకులు, సమన్వయ, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఏన్కూరు, అక్టోబర్ 17(విజయం న్యూస్):**

గ్రామాల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. ఏన్కూరు, టిఎల్ పేట, రేపల్లెవాడ, నాచారం, తిమ్మారావుపేట తదితర గ్రామాల్లో ఈ సంబరాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుతున్నారు. ఇప్పటికే నాలుగు రోజులు పూర్తయ్యాయి. ఈ సంబరాలు మరో ఐదు రోజులపాటు జరగనున్నాయి. మంగళవారం నానే బియ్యం బతుకమ్మను జరిపారు. సోమవారం రాత్రి వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు బానోతు విజయభాయి రేపల్లెవాడ, ఏన్కూరు, టిఎల్ పేట తదితర గ్రామాల్లో జరుగుతున్న బతుకమ్మ సంబరాలు, దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు.





# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**ఏన్కూరు. అక్టోబర్ 17( విజయం న్యూస్)**

మండలంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్, వైరా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సత్య ప్రకాష్ పరిశీలించారు. మంగళవారం మండలంలోని రూట్ నెంబర్ 9 లోని నూకలంపాడు, గార్ల ఒడ్డు, మేడేపల్లి, నాచారం, ఒంటి గుడిసె, మున్యా తండా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. విద్యుత్తు, త్రాగునీరు, టాయిలెట్, ర్యాంప్ సౌకర్యాలను పరిశీలించారు. ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, సెక్టార్ అధికారి ఏ నరసింహారావు, ఎంపీడీవో తుమ్మలపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు



# ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 17(విజయం న్యూస్):**

నూతన కలెక్టరేట్ లో నిర్వహించబడుచున్న ఎన్నికల కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్ కి వచ్చే ఫిర్యాదులు, చేపడుతున్న చర్యలను పరిశీలించారు. కంట్రోల్ రూమ్ లో ప్రదర్శించిన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎంసిసి, ఎఫ్ఎస్టి, ఫ్లయింగ్ స్క్వాడ్ టీముల వివరాలు, సంప్రదించాల్సిన నెంబర్లతో సహా ఉన్న ఫ్లెక్సీలను పరిశీలించారు. సి విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, పరిష్కార వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సి విజిల్ యాప్ ద్వారా 72 ఫిర్యాదులు రాగా, పరిష్కరించినట్లు, 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా 343 కాల్స్ వచ్చినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారి ద్వారా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 21 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, సిసి కెమెరాలు అమర్చినట్లు, అట్టి సిసి కెమెరాలను కంట్రోల్ రూమ్ ద్వారా నిఘా పెట్టాలన్నారు. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1950, 9063211298 లకు కాల్ చేసి ఫిర్యాదులు, సందేహాలు పరిష్కరించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, సిపిఓ ఏ. శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు మదన్ గోపాల్, రంజిత్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# శెట్టిపల్లి రాధమ్మను పరామర్శించిన పొంగిలేటి

**ఏన్కూరు, అక్టోబర్ 17(విజయం న్యూస్):**

ఏన్కూరు సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరావు సతీమణి ఎంపీటీసీ శెట్టిపల్లి రాధమ్మను మంగళవారం రాత్రి ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. రాధమ్మ వెన్ను నొప్పికి ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలుసుకున్న పొంగిలేటి శ్రీనివాసరెడ్డి గార్లవడు గ్రామం వచ్చి ఆమెను పరామర్శించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు బానోతు విజయభాయి, రాష్ట్ర మార్క్ పెట్ మాజీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, ముక్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.